నల్లగొండలో వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తా

- రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నల్లగొండలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం



నల్లగొండ : కాంగ్రెస్ కార్యకర్త సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి

నీలగిరి, మే1 : ఆగస్టు 15లోగా రైతురుణ మాఫీ ఏకకాలంలో రూ.2 లక్షలు చేయకపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నల్లగొండలోని ఎంఎన్ ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు, 13 పథకాల అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జూన్ 2 తరువాత నల్లగొండ నియోజకవర్గంలో ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ, మండల స్థాయిల్లో సమస్యల కోసం ఒక్కో వలంటీర్‌ని ఏర్పాటు చేసి మీ సమస్యల పరిష్కారం చేయిస్తానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎ లా కష్టపడి పని చేశారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అలాగే పని చేయాలన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకొని ఉదయం, సాయంత్రం ప్రచారం చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి భారీ మెజారిటీ తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు తానే భరిస్తానని అన్నారు. ఎస్ఎల్‌బీసీని మూడేళ్లలో పూర్తి చేసి, మొయిన్ కెనాల్‌కు ప్లాస్టింగ్ చేయిస్తానని చెప్పారు.

గడియారం సెంటర్‌లో పెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయిస్తానని తెపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, ఎంపీపీలు విజయలక్ష్మి, మనిమద్దె సుమన్, జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ప్రథమ బహుమతి సాధించిన కేఎన్ఎం కళాశాల విద్యార్థులు

మిర్యాలగూడ/ రామగిరి, మే 1: రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో మిర్యాలగూడ కేఎన్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు చరిత్రలో ప్రథమ బహుమతినల్లగొండ ఎన్‌జీ కళాశాల విద్యార్థులు భౌతిక శాస్త్ర విభాగంలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. కేఎన్ఎం డిగ్రీ కళాశాలకు చెందిన చరిత్ర విభాగం విద్యార్థులు ప్రిన్సిపాల్ భిక్షమయ్య, సూపర్‌వైజర్, చరిత్ర ఉపన్యాసకులు నర్సింగ్ కోటయ్య సూచన మేరకు 'నాగార్జునసాగర్ బౌద్ధ స్థలాలు' అనే అంశంపై పరిశోధన చేసి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించినట్లు తెలిపారు. నల్లగొండలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు Rainguard–An automated food grain protection system (రైన్ గార్డ్ ఆటోమేటెడ్ ఫుడ్ గ్రైన్ ప్రొటెక్షన్ సిస్టం) అనే అంశంపై ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కమిషనర్ బుర్రా వెంకటేశం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎత్తి పోతల పథకాల పరిశీలన

దుగ్గెపల్లిలో పైపులైన్ విషయంపై రైతులతో మాట్లాడుతున్న అధికారులు

త్రిపురారం, మే 1: మండలంలోని దుగ్గెపల్లి, బృందావనపురం గ్రామాల్లో ఉన్న ఎత్తిపోతల పథకాలను బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. రైతులు పైపులైన్లు మార్చాలి, కొత్త మోటార్లు వేయాలని అధికారులకు విన్నవించారు. అతి త్వరలోనే ఎస్టిమేషన్ వేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా పంప్‌హౌస్ నిర్మించి ఎత్తిపోతల పథకాలు నడిచే విధంగా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఎస్ఈ పీఎస్.నాగేశ్వర్‌రావు రైతులకు హామీ ఇచ్చారు. పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుంచి పంపింగ్ జరుగుతున్న ఎత్తిపోతల పథకాలను, రైతుల వ్యవసాయానికి అనుగుణంగా మార్చేందుకు నూతన పైపులైన్ల ఏర్పాటు,కొత్త మోటార్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వారి వెంట ఈఈ కరుణాకర్, డీఈ శ్రీనివాస్, ఏఈ ప్రవీణ్‌తోపాటు రైతులు నర్వోత్తమ్‌రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మారయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్‌షో ను విజయవంతం చేయాలి

నాంపల్లి, మే 1: చండూర్‌లో ఈ నెల 3న నిర్వహించే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహరావు కోరారు. మండల కేంద్రంలోబుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం నిర్వహించే ఈ రోడ్ షోను బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రిషన్ మృతి

దేవరకొండరూరల్, మే 1 : మండలంలోని ఇద్దంపల్లి గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన పిన్నపురెడ్డి జైపాల్‌రెడ్డి(48) వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్. గ్రామంలో ఓ ఇంటో ఫ్యాన్ రిపేర్ చేస్తుండగా షాక్ గురై అక్కడికక్కడే మృతి చెం దాడు. మృతుడి తండ్రి పాపిరెడ్డి ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నిప్పంటుకొని మిర్చిపంట దగ్ధం

గుర్రంపోడ్, మే 1:మండలంలోని జూనూతుల గ్రామంలో బుధవారం కుంభం మోహన్ మిర్చి పంటకు ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని దగ్ధమైంది. కాల్వ పక్కనే గగడ్డికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో అది వ్యాపించి పక్కనే గల రైతు మోహన్ ఎకరం మిర్చి, కరెంటు మోటారు స్టాటర్, డ్రిప్ పైపులు కాలిపోయినట్లు బాధిత రైతు తెలిపాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

ప్లాటు అమ్మబడును

సాగర్ రోడ్‌లో గల రెయిన్‌బో ఫేస్-2 వెంచర్ నందు 300 చదరపు గజములు గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. గజం 5,500/Final, సంప్ర॥ సెల్:9885650635, 6281714883.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపులి : 9182777638

జిల్లా అభివృద్ధిపై జానారెడ్డితో చర్చకు సిద్ధం

- ఈ పదేండ్లలో అభివృద్ధి జరుగలేదంటున్న జానారెడ్డి చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలి
- 17 ఏండ్లలో మీరు..10 ఏండ్లలో నేను మంత్రిగా చేసిన అభివృద్ధిపై చర్చిద్దాం
- అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు కావాలంటే మంత్రులను కలవమంటుండ్రు
- ఎస్ఐలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల్లా పని చేస్తూ బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతుండ్రు
- రాష్ట్రంలో నాలుగు నెలలుగా సోషల్ మీడియా, యూట్యూబర్లు బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పక్కన మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి , బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,

నల్లగొండ, మే 1 : ఉమ్మడి నల్లగొండ జిల్లాను జానారెడ్డి, దామోదర్‌రెడ్డి మాత్రమే అభివృద్ధి చేశారని అంటున్న మాజీ మంత్రి జానారెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మీడియా సాక్షిగా చర్చకు రావాలని.. ఎప్పుడు ఎక్కడికి రావాలో చెబితే తాను అక్కడి వస్తా అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 ఏండ్లుగా జానారెడ్డి, 10 ఏండ్లు నేను జిల్లాలో మంత్రులుగా పని చేశామని, ఆయన కాలంలో ఏం అభివృద్ధి చేశాడో.. నా పీరియడ్‌లో ఏం అభివృద్ధి చేశానో అనేది ఆయన స్వస్థలం చలకుర్తి అయినా, లేదంటే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏ నియోజకవర్గం గురించి అయినా చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జానారెడ్డి హయాంలో కేసులు, రక్తపాతం మాత్రమే జరిగాయని, కనీసం సాగునీరు అందించాలనే ఆలోచన కూడా ఆయనకు అప్పట్లో లేదన్నారు. పెద్దరికాన్ని అడ్డం పెట్టుకొని మరోసారి జిల్లాలను ఆగం చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరిన ఆయన.. ఈ సారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై సోషల్ మీడియా, యూట్యూబర్ల దాడులు పెరుగుతున్నాయని, మండలాల్లో ఎస్ఐలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల్లా అవతారం ఎత్తి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. గతంలో పలు అభివృద్ధి పనులు చేసిన కాం ట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా.. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిని కలిస్తేనే బిల్లులిస్తామని అధికారులు, అట్ల యితేనే కేసులు పెట్టమని పోలీసోళ్లు వేధిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లా అధికారులు, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా మారారని, ఆస్పత్రుల్లో వేధింపులు మొదలవడంతో సూర్యాపేటలో హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజీనామా చేసి వెళ్లిపోయాడన్నారు.

నాలుగు నెలలుగా ప్రజా పాలన గాలికి..

నాలుగు నెలలుగా రేవంత్, ఆయన తాబేదార్లు ప్రజాపాలనను గాలికి వదిలి జైళ్లు, కేసులు, పోలీసులే అని మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై వేలకొద్ది అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారని అన్నారు. అలాంటి రేవంత్‌రెడ్డికి ఇయ్యాల ఒక్క నోటీసు రాగానే ప్రజలు, ప్రజాస్వామ్యం గుర్తుకు వచ్చి బీద ఏడుపులు ఏడుస్తున్నాడని విమర్శించారు. ఐదెకరాలు ఉన్న రైతులకు రైతుబంధు రాలేదని మంత్రి తుమ్మల అంటే.. రైతుబంధు రాలేదన్నవాళ్లను చెప్పుతో కొడతానని కోమటిరెడ్డి అంటున్నాడని, ఈ విషయంలో ఎవరు ఎవరిని కొడతారో తేల్చాలని డిమాండ్ చేసిన ఆయన.. ఇద్దరు కలిసి డ్రామాలు ఆడితే ప్రజల చేతిలో మీకు చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. కేసీఆర్ రాకతో మార్పు మొదలైందని, మొదట ఒకటి అన్న కాంగ్రెసోళ్లు.. ఇప్పుడు ఐదారు అంటున్నారని, ఐదారు కాదు పదహారు సీట్లల్లో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ భద్రాద్రి కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిడ్నాప్ చేశారని.. అసలు క్రిశాంక్‌ను ఎవరైనా కిడ్నాప్ చేశారా? లేదంటే పోలీసులే అరెస్ట్ చేశారా? అనే దానిపై డీజీపీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలీ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల సమన్వయకర్తలు ఒంటెద్దు నర్సింహారెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, నాయకులు చీర పంకజ్ యాదవ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మెరుగు గోపినాథ్, జమాల్ ఖాద్రి, రావుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా వైఆర్‌పీ ఫౌండేషన్

- ఫౌండేషన్ చైర్మన్ యెలిశాల రవిప్రసాద్

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ రవిప్రసాద్, సభ్యులు, విద్యార్థులు

రామగిరి, మే 1 : పేద విద్యార్థులకు వైఆర్‌పీ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యెలిశాల రవిప్రసాద్ అన్నారు. ఫౌండేషన్ సాయంతో విద్యానభ్యసించిన 12 మంది పదోతరగతి విద్యార్థులు మంగళవారం విడుదలైన ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని ఆ సంస్థ కార్యాలయంలో విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ రవి ప్రసాద్ మాట్లాడుతూ 28 మంది ఇంటర్ విద్యార్థుల విద్యకు ఫీజు చెల్లించామన్నారు. వీరిలో బొడ్డు నవీన్ అనే విద్యార్థి ప్రథమ సంవత్సరంలో ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ సాధించినట్లు చెప్పారు. పదోతరగతి విద్యార్థులు 9.5 జీపీఏ సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు యామ దయాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న సామాజికవేత్త డాక్టర్ రాజు, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు

మిర్యాలగూడటౌన్,మే1 : తెలుగు వరల్డ్ ఆర్టిస్ట్స్ ఆర్ట్ సొసైటీ విజయవాడ ఇటీవల నిర్వహించిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జాతీయ స్థాయి బాలల చిత్రలేఖన పోటీల్లో పట్టణానికి చెందిన విజయ్ డ్రాయింగ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అవార్డులు గెలుచుకున్నట్లు ఉపాధ్యాయుడు ఇనుగుర్తి విజయ్‌కుమార్ తెలిపారు. అంబేద్కర్ జీవిత విశేషాలు,భావనలపై వేసిన చిత్రాలకు కె.రిత్వీక్‌రెడ్డి,బి.ఉజ్వలలు ప్రత్యేక బహుమతులు గెలుచుకున్నట్లు . కె.లిఖిత, సీ.హెచ్.శృతికీర్తన వేసిన చిత్రాలకు మెరిట్ సర్టిఫికెట్స్ లభించాయన్నారు. విజేతలను పట్టణానికి చెందిన సామాజికవేత్త డాక్టర్ రాజు,మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అభినందించారు.

కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మొద్దు

- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం: మాధారం కలాన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, మే 1: కాంగ్రెస్ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మి మరోసారి మోసపోవద్దని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మాధారం కలాన్ గ్రామంలోని ఎంఎం రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి నేడు వాటిని అమలు చేయలేని దుస్థితిలో ఉందన్నారు.. 420 హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసే హస్తం పార్టీకి రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కలిసికట్టుగా పని చేసి గెలిపించాలని కోరారు. క్యామ మల్లేశ్ గెలుపుతో ప్రజలకు, పార్టీ లాభం చేకూరనుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, కట్టా వెంకట్‌రెడ్డి, తాళ్లూరి మురళి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, కొన్‌రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, దుబ్బ వెంకన్న, కందుల అనిత, దాసరి వెంకన్న, చివుట సైదులు, అక్కెనపెల్లి శ్రీరాములు, గుండ్లపెల్లి రవీందర్, మామిడి రమేశ్, శంకర్, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

వాహనాలను ప్రారంభిస్తున్న ప్రేమ్‌కరణ్ రెడ్డి

చిట్యాల, మే 1 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కాపర్తిలో గ్రామంలో గల గాంధీ గుడి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కోసం ఏర్పా టు చేసిన వాహనాలను ఆ యన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ, భువనగిరి యాదాద్రి జిల్లాలలో ఈ వాహనా లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, గాంధీ గుడి మేనేజర్ జిట్ట నగేశ్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లయ్య

నకిరేకల్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్ఎం కర్ర వీరారెడ్డి, చింతకాయల పుల్లయ్య

నకిరేకల్, మే 1 : క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య క్రీడాకారులకు సూచించారు. నకిరేకల్ మండలం మంగళపల్లి హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం వేసవి శిక్షణా శిబిరాన్ని హెచ్ఎం కర్ర వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా శిబిరం బుధవారం నుంచి ఈ నెల 30 వరకు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. అంతకుముందు పదోతరగతిలో 9.8 జీపీఏ సాధించిన అయితగోని తేజస్వినితో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పదోతరగతి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో లగిశెట్టి సత్యనారాయణ, కుంచం నగేశ్ పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

తిప్పర్తి : జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కోచ్ అక్బర్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం వేసవిలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు హ్యాండ్ బాల్‌లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జన విజ్ఞాన సమితి మండలాధ్యక్షుడు విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్
- హాలియాలో నేటి బీఆర్ఎస్ రోడ్ షో జయప్రదం చేయాలి

హాలియా, మే 1 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. హాలియాలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ గురువారం సాయంత్రం 5గంటలకు హాలియాలో బీఆర్ఎస్ రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోడ్‌షోకు మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొనను న్నట్లు చెప్పారు. గత శాసన సభ ఎన్నికల్లో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

'మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి'

మాడ్గులపల్లి, మే 1: ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని డీపీఎంఓ ఎండీ. హనీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి, పలువురి ఇండ్లకు వెళ్లి వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అం దుతుందన్న భావన ప్రజల్లో రావాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ రూరల్, మే 1 : అవంతీపురం, ఈదులగూడెం 33 కేవీ ఫీడర్ల కింద గురువారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయనున్నట్లు రూరల్ ఏఈ అమర్ సింగ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. అలాగే బాదలాపురం 33 కేవీ లైన్ కింద ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు బాదాలాపురం ,అవంతీపురం ఇండస్ట్రీయల్ ఏరియాలో ,గృహాలకు విద్యుత్ సప్లయ్ ఉండదని పేర్కొన్నారు.వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

వాడవాడలా మేడే వేడుకలు

- పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించిన కార్మికులు
- జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మే డే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు పోరాటాలు తీవ్రం చేయాలని పిలుపునిచారు. ప్రజలను దోపిడీ చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ఫాసిస్ట్ బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలన్నారు. సింగరేణి, మున్సిపల్, జీపీ, విద్యుత్, మిషన్ భగీరథ తదితర రంగాల కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

మిర్యాలగూడలో బీఆర్టీయూ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి : కుక్కడంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, పక్కన బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ

దేవరకొండల